# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 182
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
ఏప్రిల్ 17, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





## మనసున్న మాస్టారూ.. మడత శ్రీనివాస్

- సమయపాలనకే మొదటి ప్రాధాన్యం
- అసాధారణ విద్యావేత్తగా గుర్తింపు
- సమాజ సేవకు గణనీయమైన కృషి
- వరించిన అవార్డులు.. సత్కారాలు
- ప్రత్యేక కథనం 7వ పేజీలో...


2లో..


## హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు

- టాస్క్ ఫోర్స్ దాడుల్లో వెలుగులోకి
- పోలీసుల అదుపులో మహిళ, ముగ్గురు విటులు


8లో..

## రాజకీయ ప్రతీకారమే

- నేషనల్ హెరాల్డ్ కేసు బూటకం
- పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



## నగరంలో దారుణం


### మూడేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నం

వరంగల్ నగరంలో దారుణం చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశకు చెందిన యువకుడు రంజాన్ కూలీ పనుల కోసం గిర్మాజీ పేటకు వచ్చి అద్దెకు ఉంటున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. అయితే పక్కనే ఉన్న మూడేళ్ల బాలికపై అతడి కన్ను పడింది. గురువారం ఎవరూ లేని సమయంలో ఆ బాలికపై లైంగిదాడికి యత్నించారు. యువకుడు చేస్తున్న పనితో బాలిక భయందోళనకు గురై ఏడ్వడంతో స్థానికులు అక్కడకు చేరుకుని రాంజాన్ ను పట్టుకొని చితకబాదారు. అనంతరం ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. నిందితుడిపై ఫోక్సో, అత్యాచారంతో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

– వరంగల్ వాయిస్, క్రైం

# అప్పుడు వెలమలు ఇప్పుడు రెడ్లు

## ప్రభుత్వంలో వారిదే పెత్తనం



- పప్పు, బెల్లాల్లా పదవులు పంపిణీ
- రాష్ట్రంలోని 47 ఉన్నత పదవులు రెడ్లకే
- ప్రశ్నార్థకంగా రాహుల్ ప్రకటించిన సమన్యాయం
- కామారెడ్డి డిక్లరేషన్ బూటకమా అంటూ ప్రశ్న
- బీసీ సమాజం మేలుకోవాలంటూ పిలుపు

తెలంగాణలో ప్రజా పాలనకాదు..రెడ్ల పాలన సాగుతోందన్న ప్రచారం సాగుతోంది. పదేళ్లపాటు రాష్ట్రంలో వెలమ పాలన కొనసాగగా ప్రస్తుతం రెడ్ల రాజ్యం నడుస్తోంది. తెలంగాణలోని 47 అత్యున్నత పదవులను వారికే కట్టబెట్టారన్న వార్త వాట్సాప్ లలో చక్కర్లు కొడుతోంది. ఒకవైపు కులగణనకు మేమే పేటెంట్లమని చెప్పకుంటూనే ముఖ్యమైన పదవులన్నీ రెడ్లకే కట్టబెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత పదవులను మాత్రం అగ్రవర్ణాల వారికే కట్టబెట్టడంపై సర్వత్రా విమర్శలొస్తున్నాయి. పది శాతం కూడా లేని రెడ్లకు పప్పు, బెల్లాల్లా పదవులు కట్టబెడుతూ 56.33 శాతం ఉన్న బీసీలకు మాత్రం మొండి చేయి చూపుతున్నారు. బీసీ వర్గాలకు అరకొర పదవులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా బీసీ సమాజం మేల్కోవాలన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఎదిరించి సాధించుకోవాలన్న కసి వారిలో పెరుగుతోంది. ఓ బీసీ మేలుకో..రాజ్యాన్ని ఏలుకో అన్న నినాదాన్ని బలంగా బీసీల్లోకి తీసుకుపోతున్నారు. మన ఓటు మనకే.. మన పదవులు మనకే అంటూ నినదిస్తున్నారు. లేకుంటే భవిష్యత్ అంధకారమవుతుందన్న వాదన బీసీల్లో బలంగా వినిపిస్తోంది.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..

# అప్పుడు వెలమలు ఇప్పుడు రెడ్లు



- ప్రభుత్వంలో వారిదే పెత్తనం
- పప్పు, బెల్లాల్లా పదవులు పంపిణీ
- రాష్ట్రంలోని 47 ఉన్నత పదవులు రెడ్లకే
- ప్రశ్నార్థకంగా రాహుల్ ప్రకటించిన సమన్యాయం
- కామారెడ్డి డిక్లరేషన్ బూటకమా అంటూ ప్రశ్న
- బీసీ సమాజం మేలుకోవాలంటూ పిలుపు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బడుగు, బలహీన వర్గాల బతుకులు బాగుపడుతాయని భావించిన వారికి తెలంగాణలో నిరాశే ఎదురవుతోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పటికీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా వారి పరిస్థితి నెలకొంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి పదేళ్ల పాటు బంగారు తెలంగాణ అంటూ ఊదర గొట్టిన నేతలు 'రావుల'కు పెద్దపీట వేశారు. వారి చేతుల్లోనే పాలన పెట్టారు. దీంతో ప్రజల ఆగ్రహానికి గురైన ఆ పార్టీని ప్రజలు గద్దె దింపారు. దీంతో కొత్తగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రెడ్డి పాలనకు శ్రీకారం చుట్టారు.

## బీసీ గణన ఏమాయే..

రాష్ట్రంలో బీసీ గణన చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే అంటూ గొప్పలు చెప్పుకుంటున్న నేతలు రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం పదవులు కేటాయిస్తామంటూ చెప్పుకొస్తున్నారు. అయితే రాజకీయ పదవుల విషయంలో ప్రకటనలు చేస్తున్న పాలకు ఉన్నతాధికారుల నియామకంలోనూ అదే దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం కేటాయించాలన్న డిమాండ్ పెరుగుతోంది. పదవులన్నీ ఉన్నత వర్గాలకు కట్టబెట్టి కేవలం రాజకీయ పదవులు మాత్రం బీసీలకు కేటాయిస్తే ప్రయోజనం ఏముంటుందంటున్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో బీసీలకు పెద్దపీట వేయాలన్న డిమాండ్ పెరుగుతోంది.

## ఉన్నత పదవుల్లో వాళ్లే..



రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత రావుల పాలన అంతమొంది రెడ్ల పాలన ప్రారంభమైంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, టీఎస్ పీఎస్సీ చైర్మన్‌గా మహేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుగా వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీగా, కోదండరాం రెడ్డి, మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఓఎస్డీ అజిత్ రెడ్డి, సీపీఆర్వో అయోధ్య రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఎం పర్సనల్ పీఏ జైపాల్ రెడ్డి, సీఎం సీఎస్ఓ చక్రవర్తి రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రణాళిక బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, టీ సాట్ సీఈఓ బొందనపల్లి వేణుగోపాల్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టూరిజం డిపార్ట్మెంట్ కార్పొరేషన్ పటేల్ రమేష్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి, సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అన్వేష్ రెడ్డి, టీజీ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, టీజీ కోఆరేటివ్ యూనియన్ మానల మోహన్ రెడ్డి, టీజీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చల్లా నరసింహ రెడ్డి, టీజీ పోలీస్ హోసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి, టీజీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మల్ రెడ్డి రాంరెడ్డి, టీజీ స్టేట్ ట్రేడ్ ప్రపోషన్ కార్పొరేషన్ ఎ.ప్రకాష్ రెడ్డి, టీజీ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ గిరిధర్ రెడ్డి, టీజీ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్మలా జగ్గారెడ్డి, శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కె.నరేందర్ రెడ్డి, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వెంకట్రామి రెడ్డి, తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్ ఎ.రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ సభ్యుడిగా పి.ప్రదీప్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, వేములవాడ రాజన్న ఆలయ ఈవోగా వినోద్ రెడ్డి, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ స్పెషల్ ఆఫీసర్ కంచర్ల వెంకట్ రెడ్డి, తెలంగాణ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అన్వేష్ రెడ్డి, తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ జంగా రాఘవరెడ్డి, తెలంగాణ స్టేట్ కో–ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ మనాల మోహన్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డెయిరీ డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఉన్నత విద్య మండలి చైర్మన్ బాల కిష్టా రెడ్డి, విద్య కమిసన్ మెంబర్ కె.జ్యోత్స్న శివ రెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ రాజి రెడ్డి, కాకతీయ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి పదవులను వెలగబెడుతున్నారు. అదే విధంగా కొత్తగా పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరునుకూడా సురవరం ప్రతాపరెడ్డి గా నామకరణం చేశారు.

## బీసీల్లో చైతన్యం..

కులగణన లెక్కల ప్రకారం బీసీలు 56.33శాతం ఉన్నట్లు ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇదే దామాషా ప్రకారం బీసీలకు ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఈ మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలన్నీ ఏకమవుతున్నాయి. ఓటు మాదే..సీటు మాదే అంటూ ఒక్కటవుతున్నారు. రానున్న రోజుల్లో రాజ్యాధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే సభలు, సమావేశాలు నిర్వహిస్తూ బీసీలో చైతన్యం రగిలిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్, రాహుల్ గాంధీ ప్రకటించిన సమన్యాయం ఏమైంది అంటూ ప్రశ్నిస్తున్నారు. ఓటు మావి పదవులు మీవా అంటూ ప్రశ్నిస్తున్నారు. బహు జనులు మేల్కొనాలి..ఎదిరించి పదవులు సాధించాలని పిలుపునిస్తున్నారు.

# హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు

- టాస్క్ ఫోర్స్ దాడుల్లో వెలుగులోకి
- పోలీసుల అదుపులో ఇద్దరు మహిళలు, ముగ్గురు విటులు



**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నర్సంపేటలోని ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళతో పాటు ముగ్గురు విటులను వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం రైడ్ చేసి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నర్సంపేటలోని మాదన్నపేట రోడ్ సీపీఐ గుడిసెల్లో నివాసముంటున్న మహిళ తన ఇంట్లోనే ఇతర ప్రాంతాల నుంచి మహిళలను తీసుకువచ్చి గత కొంతకాలంగా అత్యంత రహస్యంగా వ్యభిచారం నిర్వహిస్తోందని వెల్లడించారు. ఇందులో భాగంగా ఇద్దరు మహిళతో ఒప్పందము కుదుర్చుకొని వ్యభిచారం నిర్వహిస్తోందన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి బాధిత మహిళలను కాపాడారు. ఈ మేరకు వ్యభిచారం నిర్వహిస్తున్న గిన్నారపు ఉమతోపాటు నర్సంపేటకు చెందిన కేసనపల్లి విక్రమ్, కొయ్యల రమేష్, కొయ్యల నితిన్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రూ.2,750 నగదుతోపాటు ఐదు సెల్ ఫోన్లు, వెయ్యి కండోమ్ ప్యాకెట్లు, 29 హెచ్ఐవీ పరీక్ష నిర్ధారన కిట్లు, డిస్కవరీ బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం వీరిని నర్సంపేట పోలీసులకు అప్పగించారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసిన టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ కె.శ్రీధర్, టీం సభ్యులు వసి, రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ ఓ.కృష్ణ, కానిస్టేబుల్స్ బి.రాజు, కె.నరేష్, ఎం.గణేష్ లను టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ అభినందించారు.



# నియోజకవర్గ అభివృద్ధే ఏకైక లక్ష్యం

- ప్రతీ కుక్కకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివాదాస్పద వాఖ్యలు

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** రైతులు పండించే చిట్ట చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. వేలేరు, ధర్మసాగర్ మండల కేంద్రాల్లో పీఏసీఎస్ ధర్మసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, రూ.500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. అయితే రోడ్డు మీద మొరిగే ప్రతీ కుక్కకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. మొరిగే కుక్కలు ఎప్పటికీ మొరుగుతూనే ఉంటాయని వాటి నోర్లు ముయించే సమయం దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండేటి రాజేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

## ➲ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**వరంగల్ వాయిస్, గణపురం :** రైతులకు భూములపై స్పష్టమైన హక్కులు కల్పించడానికి, భూ సంబంధిత సమస్యలు లేకుండా చేయడానికి రేవంత్ సర్కారు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయ భవనంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి చట్ట అవగాహన సదస్సుకు ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో అమలు చేసిన ధరణి విధానం వల్ల రైతులకు తమ స్వంత భూములపై హక్కులు కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని, ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, రైతులకు అనుకూలంగా కొత్తగా రూపొందించిన భూభారతి చట్టం ద్వారా భూముల పట్ల హక్కులు స్పష్టమవుతాయని తెలిపారు. ఇకపై రెవెన్యూ రికార్డుల్లో భూముల నమోదు నిర్బంధంగా జరిగి, భూ సమస్యలు లేకుండా ఉంటాయని వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, గతంలో క్లిష్టంగా ఉన్న భూ వ్యవహారాల పరిష్కారానికి భూభారతి చట్టం ఉపయోగపడుతుందని అన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూములు మినహా, మిగతా అన్ని భూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను మే 1వ తేదీ వరకు పరిష్కరించనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన దరఖాస్తులకు వెంటనే రసీదులు ఇచ్చి, ఆన్లైన్లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపబడతాయన్నారు. భూ సమస్యల పరిష్కార అధికారాలు కలెక్టర్, తాసిల్దార్, ఆర్డీవోల వద్ద ఉండటంతో, ప్రజలు చట్టాన్ని ఉపయోగించుకుని తమ భూములను తమ పేర్లపై నమోదు చేసుకోవాలని సూచించారు. సదస్సులో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ, భూభారతి చట్టంపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రవి, ఎంపీడీవో భాస్కర్, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, కాంగ్రెస్ నాయకులు ఆర్. రాజేందర్, ఏం. శివశంకర్, చోటే మియా, వి.నారాయణ, వి.అశోక్, కె.శీను, డి.శంకర్, డి.దుర్గయ్య, డి.కుమార్ యాదవ్, డి.సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే పంట నష్టపరిహారం ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలో పలు గ్రామాల్లో కురిసిన అకాల వర్షాలు, గాలివానల కారణంగా పంట నష్టం జరగడంతో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో అకాల గాలి వర్షానికి నష్టం జరిగిన పంట పొలాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నరహరశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని వరి, మొక్కజొన్న, అరటి, వంటి పంటలు నేలకూలి పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. రైతుల పరిస్థితి దారుణంగా నెలకొందని, రైతులు పంటపై పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ గాలివాన బీభత్సంతో నోటికాడికి అందిన అన్నం మెతుకులు నేలరాలిన విధంగా పంట నాశనం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని భారతీయ జనతా పార్టీ తరఫున కొన్ని డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, బీజేపీ నాయకులు, మేకల సుమన్ కోమటి రాజశేఖర్, రైతులు, కోలా మల్లయ్య, కోలా కిషన్, అనుమాండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడులు సరికాదు

## పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలి

## డాక్టర్ మోహనకృష్ణ భార్గవ



**జనగామ వాయిస్, జనగామ :** ఇటీవల వక్ఫ్ బోర్డ్ ప్రకటన తరువాత వెస్ట్ బెంగాల్ లో జరుగుతున్న పర్యవసానాలు, హిందువులపై జరుగుతున్న అమానుష దాడులను నిరసిస్తూ హిందూ సంస్థల కార్యకర్తలు గురువారం నిరసన చేపట్టారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ సమావేశమై, పశ్చిమ బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలు, దాడులను వివరించి దేవాలయంలోనే నిరసన ప్రకటించారు. మమతా బెనర్జీ వైఖరిని, బెంగాల్ ప్రభుత్వ వైఫల్యాలను, బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడిన రోహింగ్యాలను హిందువులపై ఉసిగొలిపి దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగాల్ లో హిందువుల పరిస్థితి దయనీయంగా మారిందని, హిందువుల గృహాలపై, వ్యాపార సముదాయాలపై చొరబడి దాడులకు పాల్పడటం మాత్రమే కాకుండా భౌతిక దాడులకు, మానభంగాలకు, హత్యలకు పాల్పడుతూ విధ్వంసకరమైన వాతావరణంతో బెంగాల్ ని నెట్టివేసారని, హిందువులు బెంగాల్ ని వదిలి, ఆస్తులను వదిలి, కుటుంబాలు పారిపోయే దురదృష్టకర పరిస్థితితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రాన్ని ఆధీనంలోకి తీసుకుని, రాష్ట్రపతి పాలన ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంచు శ్రీకాంత్, గండి నాగరాజు, ఆకుల క్రాంతికుమార్, చిలువేరు హర్షవర్ధన్, సోమిరెడ్డి, కుందారపు బైరునాథ్, నాగరాజు రెడ్డి, మడికొండ వెంకటేష్, రమేష్ రెడ్డి, చిక్కుడు నగేష్, వివేక్ రెడ్డి తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

# చలో హైదరాబాద్ గోడ పత్రిక అవిష్కరణ



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఈ నెల 21న హైద్రబాద్ లోని సీతాఫల్ మండి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని టీయూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి కృష్ణమూర్తి కోరారు. గురువారం ఉద్యమకారుల స్తూపం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల అణిచివేతకు గురైన నాటి-నేటి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదికగా మరో మారు తమ గళం వినిపించేందుకు ఉద్యమకారులు నడుం బింగించామని వివరించారు. తెలంగాణ ప్రజలు ఉద్యమకారులను ఆదరించి కలిసి రావాలని పిలుపునిచ్చారు. టీయూఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రామారావు, జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎండీ అస్గర్, డోర్నకల్ మండల ప్రెసిడెంట్ అజ్మీర పరిష నాయక్, టౌన్ ప్రెసిడెంట్ మామిడి నాగరాజు, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నా, గుంటి కొమురెల్లి, మేకపోతుల వెంకన్న, గాజుల సురేష్, కోదాటి వెంకన్న, మాతంగి అనిల్, అజ్మీర వీరన్న,కుంబం ప్రశాంత్ తదితరుల పాల్గొన్నారు.

# ఏకవీర దేవి దేవాలయం పరిసరాల్లో స్వచ్ఛభారత్



**వరంగల్ వాయిస్, మొగిలిచెర్ల :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ అధ్యక్షుడు ల్యాదల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో మొగిలిచర్లలో కాకతీయులు నిర్మించిన పురాతన కట్టడమైన ఏకవీర దేవి దేవాలయంలో పరిసర ప్రాంతాలు స్వచ్ఛభారత్ చేసి దేవాలయం శుద్ధి చేయడం జరిగింది. అనంతరం గత 11 సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన సంస్కరణలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించుకుంటూ పాంప్లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ బీజేపీ అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే బీజేపీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బిల్లా రమేష్, ఓబీసీ మొర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కామగోని రఘుపతి, డివిజన్ నాయకులు లెంకలపెల్లి స్వామి, రాదారపు మల్లికార్జున్, పాలకుర్తి రాజేష్ గౌడ్, గబ్బెట శ్రీనివాస్, బండారి కుమారస్వామి, రాచ మల్ల వీరస్వామి, పిల్లల రవీందర్ గౌడ్, గుండబోయిన రంజిత్, జెల్ల నాగరాజు, కందుల రవి వర్మ, నమతా బాజీ రామకృష్ణ, నారెడ్ల రాములు, బందెల రేణుక, మందకోర్నిల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖకు ఫొటో బహుకరణ



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను గురువారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య ఉపాధ్యక్షుడు సిలువేరు శ్రీకాంత్ నేత మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి కొండా సురేఖకు ఫొటోను బహుకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య ఉపాధ్యక్షుడు సిలువేరు శ్రీకాంత్ నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి కులస్తుల సంక్షేమంతో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన పాశం సంజీవ రెడ్డి

## ◆ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, ఈ వృత్తిలో ఉన్న గౌరవం అంకిత భావం మరే వృత్తిలో లేదని ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుడు పింగిలి శ్రీ పాల్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల విద్యాధికారి, ములుగుపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పాశం సంజీవ రెడ్డి-రజితాదేవి పదవీ విరమణ సన్మాన సభ బుధవారం రాత్రి గోపాల్ పూర్ ఆదర్శ కాలనీలో జరగగా పింగిలి శ్రీ పాల్ రెడ్డి, పీఆర్టీయూ సంఘం ప్రతినిధులు విచ్చేసి సంజీవ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 36 ఏళ్లు వివిధ పాఠశాలల్లో పని చేసి ఎంతో మంది విద్యార్థులని భావి భారత పౌరులుగా చేశారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమ టీచర్ గా రాణించారని మండల విద్యాధికారిగా ఆయా పాఠశాలల్లో గుణాత్మక విద్య అందేలా కృషి చేసి విద్యా రంగంలో మండలాన్ని ముందంజలో నిలిపారని వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు ఈ అభినందన సమావేశంలో పీఆర్టీయూ హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల తిరుపతి రెడ్డి, పలిత శ్రీహరి, మల్హర్ మండల ఎంఈవో లక్ష్మణ్ బాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్య క్షులు పింగిలి విజయ పాల్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అశోక్, లెక్కల రవీంద్ర రెడ్డి, భాను ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# కోటగుళ్లలో చెల్పూర్ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పూజలు



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో చెల్పూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# అడ్వకేట్స్ మ్యూచువల్ సొసైటీ ప్రధాన కార్యదర్శిగా "గంధం"



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లా న్యాయవాదుల పరస్పర సహాయ సహకార సంఘం (యునైటెడ్ వరంగల్ అడ్వకేట్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్) ఎన్నికలు హనుమకొండలో ఘనంగా జరిగాయి. సొసైటీ అధ్యక్షుడిగా పీసరి రాము, ఉపాధ్యకుడిగా ఉప్పు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా గంధం సురేష్, కోశాధికారిగా నాంసాని చంద్రశేఖర్ ఎన్నికైనట్లు సొసైటీ ప్రకటించింది. ఈ నూతన కమిటీ ఏడాది పాటు న్యాయవాదుల సంక్షేమం కోసం పనిచేయనుంది.

# కాబోయే వధూవరులను ఆశీర్వదించిన రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వలుపదాసు రాజన్న లావణ్య దంపతుల రెండవ పుత్రుడు అక్షిత్- ప్రశాంతితో మాట ముచ్చట కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా హాజరై ఆశీర్వదించి అక్షింతలు వేశారు. అలాగే రామ సాధన, రామ ధనవర్షిని, వలపదాసు ఫ్యామిలీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఏసీపీ ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గురువారం హనుమకొండ సాయిబాబా మందిరాలు ట్రాఫిక్ ఏసీపీ తీర్థాల సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరానికి ఇరువురు కుమార్తెలు సుష్మా స్వరాజ్, కేష్మా స్వరాజ్ లతో విచ్చేసిన ఆయనకు పూజారులు మణిశర్మ, చందులు ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించారు. మందిర చైర్మన్ మత్తుకుమల్లి హరగోపాల్, బాబా శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందిర ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, రాకం సదానందం, వెయ్యి గండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వం స్పందించాలి
- ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్ సెంటర్ లో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆయనతో పాటు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం దేశాయిపేటలో తూర్పు నియోజకవర్గ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిందని వాటిని పంపిణీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రోడ్డు ఎక్కడం సిగ్గుచేటని విమర్శిస్తూ ప్రభుత్వం దిగివచ్చి వెంటనే జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలని, ఈ విషయంలో మంత్రి కొండా సురేఖ దృష్టి సారించాలని లేకపోతే వారి తరపున ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కేడల ప్రసాద్, తెలంగాణ కొమురయ్య, ఐతం నగేష్, పెరుమాండ్ల లక్ష్మణ్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** ఈనెల 21 నుంచి 28 వరకు వారం రోజులపాటు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం (Special Immunization campaign) హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ.అప్పయ్య తెలియజేశారు. హసన్ పర్తిలో గురువారం జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, డబ్ల్యూహెచ్ఓ సర్వేలెన్స్ వైద్యాధికారి డాక్టర్ అతుల్, జిల్లాలోని వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి శిశువుకు గర్భిణీ స్త్రీ కి షెడ్యూల్ ప్రకారం అన్ని రకములైనటువంటి టీకాలు ఇవ్వడం ఈ ప్రత్యేక ఇమయునైజేషన్ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రతి బుధవారం, శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు అలాగే మైగ్రేషన్ వంటి కారణాలవల్ల కొందరికి టీకాలు మిస్అవుతున్నాయని, అలాంటి వారందరినీ గుర్తించి తగిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని కోరారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, డాక్టర్ అతుల్ వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్, వ్యాక్సిన్ భద్రపరిచే విధానం, యాక్షన్ ప్లాన్ తదితర అంశాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 21 నుంచి 28, మే నెలలో 21 నుంచి 28 వరకు జూన్ నెలలో 23 నుంచి 30వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలియజేశారు. టీకాలు ఇచ్చిన వారందరి వివరాలను యువిన్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, వీసీ సీఎం శిరీష, ఎల్ డీ కంప్యూటర్ సునీల్, జయంతి పాల్గొన్నారు.

# కేసీఆర్‌నే తెలంగాణకు శ్రీ రామరక్ష



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలంలోని దౌలత్ నగర్, పర్వతగిరి, కల్లెడ, అన్నారం ఎంపీటీసీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని మాజీ వైస్ ఎంపీపీ మరియు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ఇంచార్జ్, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ కార్పొరేటర్ చింతల యాదగిరి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను కేసీఆర్ పండుగలా నిర్వహించనున్నారని ఆయన పేర్కొన్నారు. మాజీ జడ్పీటీసీ పంతులు, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు ఎర్పుల శ్రీనివాస్, ఆమడగాని రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, చింతల శ్రీనివాస్, బూర శ్యామ్, కొల్లూరి వెంకటేశ్వర్లు, పిండి వెంకటేశ్వర్లు, మట్టపల్లి మాధవరావు, జనార్ధన్ రెడ్డి, వెంకట్ రాజు, జంగిలి యాకయ్య, నరేష్, చిరుత విజయ్, బోట్ల కిష్టయ్య, బోట్ల భాస్కర్, సంతోష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుకు అండగా భూభారతి చట్టం



**వరంగల్ వాయిస్, సంగెం :** మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జరిగిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం -2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు కోలాటాలు, డప్పు చప్పులతో కలసి భూభారతి చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి ప్రారంభించారు. ఈసందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం-విధి విధానాలు వివరించారు.

# పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంచాలి

■ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్ర డీజీపి రాష్ట్రంలోని అన్ని పోలీస్ కమిషనరేట్ ల పోలీస్ అధికారులతో, జిల్లా ఎస్పీలతో నేరాలపై రివ్యూ సమావేశ నిర్వహించి పలు సూచనలు ఇచ్చిన సందర్భంగా గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలలో పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా చేపట్టాల్సిన విధులు, నేరాల నియంత్రణ, శిక్షల శాతం పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ సీడ్స్ జిల్లాలోకి రావడం గాని, జిల్లా నుంచి రవాణా కానీ జరగకుండా పూర్తిగా నియంత్రించాలని, అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని, అవసరం ఐతే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చెయ్యాలని ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాలు, వేధింపులపై అలసత్వం వద్దని, ఆ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. బెట్టింగ్ వ్యసనం వైపు యువత వెళ్లవద్దని, బెట్టింగ్ లు అడిన, ఆడించిన అట్టి వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల వినియోగం జిల్లాలో కనిపించనప్పటికీ వాటి సరఫరా ,వినియోగం పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికీ ప్రోత్సాహకాలు అందించారు. మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్, డీసీఆర్బీ డీఎస్పీ గంద్రతి మోహన్, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్.బి, డీసీఆర్బీ, ఐటీ సెల్ ఇన్ స్పెక్టర్లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సై, ట్రైనీ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలి

## ● రాచర్ల బాలరాజు డిమాండ్



**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదాన్ :** దేశాయిపేట లక్ష్మీ టౌన్ షిప్ పరిసరాల్లో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే వారికి ఇవ్వాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోచమ్మ మైదానం జంక్షన్ లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టుల శిబిరాన్ని, ఆయనతో పాటు ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జర్నలిస్టులు ఆందోళన చేస్తున్నారని, అయినప్పటికీ ప్రభుత్వం నుంచి జిల్లా అధికారుల నుంచి స్పందన కరువైందన్నారు. దేశ ప్రజల సమస్యలను భద్రతను శాసన కార్యనిర్వాహక న్యాయశాఖ దృష్టికి తీసుకుపోవడంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టు వ్యవస్థ కొంతమంది కార్పొరేట్ శక్తుల ఆధీనంలో ఉన్న నేటి స్థితిలో స్థానికంగా వివిధ వర్గాల ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకు పోవడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని ఆయన అన్నారు. ప్రింటింగ్ మొదలు ఎలక్ట్రానిక్ ఆన్ లైన్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు రోజువారి కనీస వేతనం కూడా దక్కే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టు అంటే గౌరవప్రదమైన వృత్తిగా మారింది తప్ప సంతోషకరమైన జీవన విధానం లేదన్నారు. కనీసం నిలువ నీడలేని పరిస్థితుల్లో ఉన్న జర్నలిస్టులు గత ప్రభుత్వాన్ని ఇల్లు కట్టాలని కోరడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. తూర్పు నియోజకవర్గం నుంచి మంత్రిగా ఉన్న కొండా సురేఖ స్పందించి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



## ■ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పాత వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సోదరుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 15 నెలల పాలనలో రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని చెప్పక తప్పదన్నారు. రైతు సోదరులు మార్కెట్ తీసుకువచ్చే సరుకును మంచిగా ఆరబెట్టి తీసుకువచ్చి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మి ప్రైవేటుకు వ్యాపారస్తులకు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్, జమ్మికుంట తహసీల్దార్ గట్ల రమేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ మల్లేశం, గ్రేట్ టు సెక్రెటరీ రాజు, జమ్మికుంట మండల రెవిన్యూ ఆర్ఐ గడ్డం శంకర్, జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం సీఈవో రవీందర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జమ్మికుంట మండల అడ్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎగ్గెటి సదానందం, మహమ్మద్ రషీద్ పాషా, కందాల తిరుపతి, దిడ్డి శ్యాం కుమార్, నల్లగోని సతీష్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, మాదాసి సునీల్, ఎన్ రాజేశ్వర్ రావు, టి శ్రీనివాస్, ఎం సురేష్, గడ్డం దీక్షిత్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కనపర్తి లింగారావు, అంబాల రాజు, బండారి ప్రశాంత్, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ● మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి అన్నారు. గురువారం నడికూడ మండలంలోని రాయపర్తి, ముస్త్యాలపల్లి, రామకృష్ణాపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. రాయపర్తి గ్రామంలో దుర్గాభవాని గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో, ముస్త్యాలపల్లి గ్రామంలో మారుతి ఐకేపీ సెంటర్, రామకృష్ణపూర్ మహేశ్వర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు తేమశాతం ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమాదేవి, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుడ్ల మలహలరావు, సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, మహిళా సంఘాల సభ్యులు కావ్య, లక్ష్మి, రాధ, ప్రియాంక, రాణి, సుగుణ, చందన, విమల, నిర్మల, అరుణ ఎరుకల భారతి, సుకపాల పొన్నాల సునీత, యార రజిత, పెల్లి పద్మ, సీసీ రాజు, కుమారస్వామి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, దామెర :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని మండల ప్రత్యేక అధికారి బాలరాజు అన్నారు. గురువారము దామెర మండలంలోని రైతు వేదికలో ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై జరిగిన సమావేశంలో గ్రామాల ప్రత్యేక అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న ఈ కార్యక్రమంలో అధికారులు, కమిటీ సభ్యులు అర్హత గల వారికి తప్పనిసరిగా లబ్ధి చేకూర్చేలా ఎంపిక చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన, ఎంపీఓ రంగాచారి, గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎయిడెడ్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

## వరంగల్ డీఈఓకు వినతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎయిడెడ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం వరంగల్ డీఈఓ జ్ఞానేశ్వర్ కు ఎయిడెడ్ టీచర్ల జాక్ కన్వీనర్ ఏ.కే తన్వీర్, కో-కన్వీనర్ శ్రీధర్, పూర్ణచందర్ విజ్ఞప్తి చేశారు. దీనికి డీఈఓ స్పందిస్తూ అన్ని విషయాలకు ఓపికగా వివరణ ఇచ్చినట్లు జాక్ ప్రతినిధులు తెలిపారు. ఇన్కమ్ టాక్స్ డిడక్షన్ లో మినహాయింపు కోరే వారు సరైన ఆధారాలతో డిక్లరేషన్ అందించినచో ఐ.టీ డిడక్షన్ తగ్గింపు చేస్తానని తెలిపారు. రిటైర్ మెంట్ కాబోయే వారి కూడా అవకాశం కల్పిస్తానని తెలిపారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ సర్టిఫికెట్, పెన్షన్ ప్రపోజల్స్ కోసం వారి రికార్డులు అందజేయాలని సూచించారు. ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని రావాలని, దానికి తను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు ఎం.కె నజ్మొద్దిన్, రవీందర్, దినేష్, మోసినొద్దిన్, నారాయణ రెడ్డి, రామ్ రాజు, రవి, జహీరొద్దిన్, వెంకట రమణ, మురలీధర్, శ్రీనివాస్ గౌడ్, మహేష్, సౌభాగ్య, ప్రియదర్శిని, శారద, అరుణ, మధుకళ, రమాదేవి, రాజమణి, రాజ్య లక్ష్మి పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** పేద కుటుంబంలో ఉండి పరిస్థితులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరుసలో ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐదు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు, రూ.76 లక్షల విలువ చేసే చెక్కులను స్వయంగా ప్రణవ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు వచ్చిన వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని, వారు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రూ.1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటామని, సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** పట్టణంలోని దుర్గ కాలనీకి చెందిన పురంశెట్టి తిరుపతి ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలనీ, అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే, హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# దెబ్బతిన్న పంటల పరిశీలన



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మంగళ వారం సాయంత్రం కురిసిన అకాల వర్షం( వడగళ్ల వాన) వలన భూపాలపల్లి నియోజక వర్గంలో పలు మండలాల్లో పంటలు దెబ్బతిన్న విషయం విధితమే. గురువారం శాయంపేట మండలంలోని కోల మల్లయ్య, గాజె చిరంజీవిలకు చెందిన అరటి తోటలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూపాలపల్లి శాసన సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ బుధవారం ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రాలను అందజేసినట్టు తెలిపారు. రైతులు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కోరారు. దెబ్బతిన్న పంటలను గూర్చి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు సహాయం అందేలా చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం శాయంపేట మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని svkk ఫంక్షన్ హాల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసు నమోదుకు నిరసనగా బైక్ ర్యాలీ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాసని చంద్రప్రకాష్, చల్ల చక్రపాణి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి, చిందం రవి, వైనాల కుమారస్వామి, మారెపల్లి కటయ్య, రాజేందర్, కొమ్ముల భాస్కర్, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, అబ్బు ప్రకాశ్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, డైరెక్టర్ శానం కుమారస్వామి, చింతల రైపాల్, భాషని మార్కండేయ, భాషని శాంతా రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల రాస్తారోకో




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ పెట్టిన కేసులను నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మదర్ థెరిస్సా సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల రాస్తారోకో చేపట్టారు. ఈడీ వెంటనే కేసులను ఉపసంహరించాలంటూ, కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు దేవరం ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తనకు వ్యతిరేకంగా ఉన్న, తన మాట వినని వారందరిని ఈడీ, సీబీఐల పేరుతో వేధిస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం వెంటనే కేసులను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కుక్కలు స్వైర విహారం

## 15 మందికి తీవ్ర గాయాలు



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** కుక్కలు స్వైర విహారం చేసి 15 మందిని గాయపరిచిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కొంత మందిని గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించగా , మరికొంత మందిని మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయంపై గ్రామస్తులు మాట్లాడుతూ బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ఐదు కుక్కలు గ్రామానికి వచ్చి వీధుల్లో కనపడిన వారిపై స్వైర విహారం చేసి గాయపరిచాయని, పెద్దల పరిస్థితి ఈ విధంగా ఉంటే చిన్న పిల్లలు అయితే చనిపోయేవారని, అధికారులు వెంటనే కుక్కల బారి నుంచి రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

## బాధిత రైతులను ఆదుకుంటాం

### వరంగల్ వాయిస్ కథనానికి స్పందన




**వరంగల్ వాయిస్, పరకాల :** నిన్న వరంగల్ వాయిస్ న్యూస్ పేపర్ లో వర్షార్పణం కథనానికి స్పందించి అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల మండలం లక్ష్మీపురం నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట, అలాగే పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తడిసిన వరి ధాన్యాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. అలాగే నడికూడ మండలం నరసక్కపల్లి గ్రామంలో ఉడుత లక్ష్మీ రాజయ్య ఇల్లు గాలి దుమారానికి ఇంటి పై కప్పు లేచిపోగా వారిని పరకాల ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు.



# అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి



● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**వరంగల్ వాయిస్, జనగామ :** ప్రభుత్వ పథకాల అమలు సక్రమంగా చేయడంలో వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. గురువారం జిల్లాలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకం, తాగునీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ, పింఛన్లు, కుక్క కాటు నివారణ, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, గత జనవరి 26న ఎంపిక చేసిన మోడల్ గ్రామాల్లో ఈ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా లోని అన్ని మండలాలలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, అలాగే ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన 3500 ఇళ్ల కోసం అర్హత కలిగిన వారినే ఎంపిక చేయాలని, జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా వ్యవహరించాలని తేల్చి చెప్పారు. ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, రవీందర్, డీపీఓ స్వరూప, డిప్యూటీ సీఈఓ సరిత, ఎల్డీఎం శ్రీధర్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మాధవీ లత, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

### శంతన్ రామరాజు విజ్ఞప్తి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఆశించే ప్రతి తల్లిదండ్రి ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డు, శ్రీరామనగర్ బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల స్థాయిలోనే కాక, వాటిని మించే విధంగా కూడా ప్రభుత్వ పాఠశాలలు సేవలందిస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి పెద్దపీట వేసి, పాత భవనాలకు మరమ్మతులు చేయడం, కొత్త భవనాలు నిర్మించడం ద్వారా బడిని ఆకర్షణీయంగా మార్చిందన్నారు. తల్లిదండ్రులు తమ పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సేవలను అర్థం చేసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంచాల రాజేష్, ఉపాధ్యాయురాలు రజని, పలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను ఆశ్రయించొద్దు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామంలో పెగడపల్లి పాక్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, పెగడపల్లి పాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, హసన్ పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ అనిల్, నన్నబోయిన రవి, రమేష్, శివతో పాటు రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**వరంగల్ వాయిస్, జనగామ:** బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలో గల బతుకమ్మ కుంటను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంట సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి, నెలరోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కుంట పూడికతీత పనులను కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నీటి పారుదల శాఖ ఈఈ మంగీలాల్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఏ పని చేసినా మనసు పెట్టి చేస్తే అది మంచి ఫలితాన్ని ఇస్తుందనేది నానుడి. అలాంటిది వేలమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో మనసు, బుద్ధి పెట్టి పని చేస్తే ఉత్తమ సమాజ నిర్మాణంలో భాగం కావొచ్చు. అలా చేసే ప్రత్యేక వ్యక్తిత్వం గల వ్యక్తులు కొంతమంది మాత్రమే ఉంటారు. అలాంటి ఉన్నతమైన ఆలోచనలున్న వ్యక్తే మనసున్న మాస్టారూ.. **మడత శ్రీనివాస్.** ఏదీ ఆశించకుండా మనం వృత్తి ధర్మాన్ని పాటించడమే మనకు అవార్డులు.. రివార్డులు అని నమ్మే ఆయనకు అడగకుండానే తన సేవలను గుర్తించిన ప్రభుత్వాలు ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డులతో గౌరవించింది. దీన్ని బట్టి మడత శ్రీనివాస్ కు వృత్తి పట్ల ఉన్న అంకిత భావం ఎలాంటితో అర్థం చేసుకోవచ్చు. వృత్తినే దైవంగా భావించే ఆయన విద్య, సమాజ సేవకు చేసిన కృషి ఎనలేనిది.

గడ్డం
కేశవమూర్తి





- సమయపాలనకే మొదటి ప్రాధాన్యం
- అసాధారణ విద్యావేత్తగా గుర్తింపు
- సమాజ సేవకు గణనీయమైన కృషి
- వరించిన అవార్డులు.. సత్కారాలు

# మనసున్న మాస్టారూ..
# మడత శ్రీనివాస్

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావు పేటకు చెందిన మడత కొమురయ్య–ఎల్లమ్మ దంపతులకు మడత శ్రీనివాస్ 25-01-1965లో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం 1971-76 లో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు అప్పలరావు పేట ప్రాథమిక పాఠశాలలో చదివారు. ఆరు నుంచి పదో తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ నెక్కొండ, ఇంటర్ మహబూబీయా పంజతన్ జూనియర్ కళాశాల వరంగల్, డిగ్రీ సీకేఎం కాలేజీ వరంగల్, పీజీ ఎంకామ్ కాకతీయ యూనివర్సిటీ, బీఈడీ ని 1988లో వరంగల్ ప్రభుత్వ బీఈడీ కళాశాల లో పూర్తి చేశారు. ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా సైన్స్ పై ఆయనకున్న మక్కువతో, స్కూల్ అసిస్టెంట్ కావాలనే కోరికతో పలు డిగ్రీలు చదివారు. 1998-2001లో బీఎస్సీ, బీజడ్ సీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రం సీకేఎం కాలేజ్ వరంగల్ లో చేశారు. బీఈడీ బయోలాజికల్ సైన్స్ 2002-2003 కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్, 2005 నుంచి 2007 వరకు కర్ణాటకలోని ప్రముఖ కువెంపు విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ బోటనీ చదివారు.

## ఉద్యోగ ప్రస్థానం ..

మడత శ్రీనివాస్ 1988లో బీఈడీ పూర్తి కాగానే 1989 డీఎస్సీలో అర్హత సాధించి ఉద్యోగం పొందారు. 10-12-1990లో ఎంపీపీఎస్ వెంకటాపూర్ నెక్కొండలో స్పెషల్ టీచర్ గా నియామకమై 1990-1992 వరకు కొనసాగారు. 1992 నుంచి 2002 వరకు ఎస్జీటీ జడ్పీహెచ్ఎస్ పెద్ద కోర్పోల్, పదోన్నతి పొంది 2002 నుంచి 2006 వరకు ఎస్జీటీ ప్రధానోపాధ్యాయుడిగా నెక్కొండలో పనిచేశారు. పెద్ద కోర్పోల్ ఎంపీపీఎస్ నెక్కొండలో 2006 నుంచి 2009 వరకు, పెరుమాండ్ల సంకీస, ఆతర్వాత ప్రమోషన్ పొంది డోర్నకల్ మండలంలో జడ్పీహెచ్ఎస్ లో పనిచేశారు. హెచ్ఎంగా స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల అన్నారం ఎంపీ యూపీఎస్ లో 2009 నుంచి 2018 వరకు కొనసాగారు. 2018 నుంచి 2025 వరకు ఎంపీయూపీఎస్ బూరుగుమళ్ల గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు. మొత్తం సుమారుగా 35 సంవత్సరాల ఉద్యోగ కాలంలో 15 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా, 20 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయుడిగా వివిధ పాఠశాలలో విజయవంతంగా విధులు నిర్వహించిన మడత శ్రీనివాస్ 2025 ఏప్రిల్ 30న ఉద్యోగ విరమణ పొందుతున్నారు.

## వివాహం... కుటుంబ నేపథ్యం



వర్ధన్నపేట మండలం పంథిని గ్రామానికి చెందిన మేనమామ సట్ల విజయభాస్కర్–ఉపేంద్ర దంపతుల ప్రథమ పుత్రిక జలాదేవితో 1990 జూన్ 3న వివాహం జరిగింది. మడత శ్రీనివాస్–జలాదేవికి మడత శాలినీ దేవి, ఎమ్మెస్సీ మ్యాథ్స్ బీఈడీ ని కొత్తగూడెం సింగరేణి సంస్థ మైనింగ్ ఇంజినీర్ ఓరుగంటి గౌతంకు ఇచ్చి వివాహం జరిపించారు. మడత విప్లవ జ్యోతి ఎంఎస్సీ మ్యాథ్స్ బీఈడీకి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిలువేరు ప్రమోద్ కుమార్ తో వివాహం చేశారు. తనకు వెన్నంటి ఉంటూ తన జీవన గమనంలో తన అభివృద్ధిలో భాగస్వామి అయి, తన 35 సంవత్సరాల సర్వీసు విజయవంతంగా నిర్వహించడంలో తన జీవిత భాగస్వామి జలాదేవి సేవలు గొప్పవి. ఆమె తన జీవితంలోకి రాకపోతే ఈ స్థితిలో ఉండేవారు కాదు. తన కష్టసుఖాల్లో బామమరిది సీఐ సట్ల కిరణ్ కుమార్ కూడా కీలక పాత్ర పోషించారు.

## అవార్డులు.. సత్కారాలు..

మడత శ్రీనివాస్ ఉపాధ్యాయుడిగా అందించిన సేవలను గుర్తించిన ప్రతిభా స్వచ్ఛంద సేవా సంస్థ 2001లో నర్సంపేట డివిజన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేసింది. అలాగే, 2002లో నెక్కొండలో బాలల దినోత్సవం సందర్భంగా ఎంఈవో ప్రశంసా పత్రంతో గౌరవించింది. అనంతరం 2003లో అప్పటి కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. 2003లోనే మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును నెక్కొండ పెద్ద కోర్పుల్ గ్రామంలో ఎంఈవో ప్రదానం చేశారు. 2005 గ్రామ పంచాయతీ కార్యాలయంలోగ్రామ సర్పంచ్ సత్కారం పొందారు. 2011, 2019లో వరుసగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను జిల్లా కలెక్టర్లు రాహుల్ బొజ్జా, హరిత నుంచి అందుకున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 2023లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. 2016- 17 సంవత్సరంలో జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ద్వారా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు. ఒక ఉపాధ్యాయుడికి అవార్డు అందుకోవాలంటే కనీసం 20 సంవత్సరాల అపార అనుభవం కలిగి ఉండాలనేది ప్రభుత్వ నిబంధన. కానీ, ఉపాధ్యాయుడిగా మడత శ్రీనివాస్ పనితనాన్ని అధికారులు గుర్తించి 13 సంవత్సరాల అనుభవ కాలంలోనే ఆయనకు అవార్డు ప్రధానోత్సవం చేయడం విశేషం. ఇప్పటివరకు అందుకున్నటువంటి అవార్డులలో ఏ ఒక్క అవార్డుకు కూడా ఆయన ఎలాంటి దరఖాస్తు చేసుకోలేదు. తన ఉద్యోగ కాలంలో ఒక్క దరఖాస్తు కూడా చేసుకోకుండానే అధికారుల గుర్తింపుతోనే అనేక అవార్డులు సన్మానాలు పొందిన ఉపాధ్యాయుడిగా మడత శ్రీనివాస్ చరిత్ర కెక్కారు.

## సమయపాలనకే ప్రాధాన్యం..

మడత శ్రీనివాస్ ఉద్యోగ జీవితంలో సమయపాలనకు అత్యంత ప్రాధాన్యతనిచ్చేవారు. తన మొత్తం సర్వీసులో ఐదు రోజులు ప్రార్థనకు రెండు నిమిషాలు ఆలస్యమైన కారణంగా హాఫ్ డే సీఎల్ వేసుకొని మళ్లీ అఫ్ డే పాఠశాలలో తిరిగి పని చేసిన సిన్సియారిటీ ఆయన సొంతం. దాతల నుంచి విరాళాలు సేకరించి పాఠశాలలో వనరులు, మౌలిక వసతులు సమకూర్చే వారు. వేసవి సెలవులు, దసరా, సంక్రాంతి సెలవులలో 7, 10వ తరగతి విద్యార్థులకు ప్రైవేటు క్లాసులు, స్టడీ అవర్స్ నిర్వహించేవారు. పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు దత్తత ఇచ్చి.. వేసవి సెలవులలో నీరు పోయించి చెట్ల సంరక్షణలో పాలు పంచుకునేవారు. పనిచేసిన ప్రతి పాఠశాలలో గ్రామ ప్రజలు, ప్రభుత్వ అధికారుల చేత అనేక సన్మానాలు, మన్ననలు పొందిన ఘనత ఆయనది. ఎంపీపీఎస్ పెద్దకోర్పులు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసిన కాలంలో 478 మంది విద్యార్థులతో వరంగల్ జిల్లాలో మొదటి పాఠశాలగా, 2005లో జిల్లాలో మొట్టమొదటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలగా ఎంపీపీ పెద్దకొర్పొల్ ప్రసిద్ధికెక్కింది. దాతల సహకారంలో తాను పనిచేసిన పాఠశాలల్లో మహాత్మా గాంధీ విగ్రహాలు, సభా వేదికలు, పాఠశాల గేట్లు, ప్రతిభ గల విద్యార్థులకు బహుమతులు అందించడం వంటి కార్యక్రమాలు చేసి అందరి మనసులను చూరగొన్నారు. తాను పని చేసిన గ్రామాలల్లో ప్రైవేటు పాఠశాలలు మూతపడే విధంగా తన పనితనం కొనసాగేది.









## ఉద్యోగ జీవితంలో అందరి సహకారం..

బోధన, సమాజ సేవ పట్ల మడత శ్రీనివాస్ అంకితభావం ఆయనకు అనేక ప్రశంసలు తెచ్చిపెట్టింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులకు జాతీయ అవార్డుల పథకం, పాఠశాల విద్య, సమాజ సేవకు గణనీయమైన కృషి చేసిన అసాధారణ విద్యావేత్తగా గుర్తింపు పొందారు. చివరగా తన అభిప్రాయం ప్రకారం తన మొత్తం సర్వీస్ లో సుమారు 35 సంవత్సరాలు పనిచేశారు. సుదీర్ఘ కాలం 20 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి తను పనిచేసిన చోట ప్రత్యేక ముద్ర వేశారు. తన ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో ఉపాధ్యాయుల టీం వర్క్, దాతల సహకారం, అధికారులు, ఉన్నతాధికారుల ప్రోత్సాహం, సహకారమే తనను ముందుకు నడిపిందని త్రికరణ శుద్ధిగా నమ్ముతారు ఆయన. తన సర్వీసు కాలంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి మడత శ్రీనివాస్ తన ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి తన కృతజ్ఞతను చాటుతున్నారు.

8

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

గురువారం, ఏప్రిల్ 17, 2025



# రాజకీయ ప్రతీకారమే

- నేషనల్ హెరాల్డ్ కేసు బూటకం
- పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని బీజేపీ రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆరోపించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే అని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అన్నారు. ఆయన దేశ ప్రజల గొంతుక అని అభివర్ణించారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని, బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారని మండిపడ్డారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈవి.శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఎ.నాగరాజు, పులి రాజు, బంక సరళ, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం, అంబేద్కర్ రాజు, గుంటి స్వప్న, రహీమున్నిస్సా బేగం, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, పల్లె రాహుల్ రెడ్డి, అలువాల కార్తిక్, తోట పవన్, పల్లకొండ సతీష్, మహమ్మద్ ఖుర్షీద్, కొంటె సుకన్య, మాదిశెట్టి సతీష్, లహరి, గాండ్ల స్రవంతి, లహరి, బైరబోయిన రమేష్, నేహల్, ఇప్ప శ్రీకాంత్, ఎస్. కుమార్ యాదవ్, ఓరుగంటి పూర్ణ శ్రీదర్ యాదవ్, హరిసింగ్, తడక సుమన్, మధు,సంగీత్. దొంగల కుమారస్వామి, సిరిల్ లారెన్స్, ఝాన్సి, తదితరులు పాల్గొన్నారు.



## పోటీని తట్టుకొని ముందుకు సాగాలి

■ బీఎస్ ఎన్ ఎల్ సలహా సంఘం సమావేశంలో ఎంపీ రవిచంద్ర

**వరంగల్ వాయిస్, నల్లగొండ :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) నల్లగొండ బిజినెస్ ఏరియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్నదన్నారు. అయితే, ఈ రంగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను నిశితంగా గమనిస్తూ, పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ పోటీ ప్రపంచాన్ని తట్టుకుని మున్ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సమావేశం అనంతరం అధికారులు ఎంపీ వద్దిరాజుకు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు, జ్ఞాపికను బహుకరించారు.



## ఘనంగా కళాశాల వార్షికోత్సవం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం ఘనంగా కళాశాల వారికోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సోనబోయిన సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ నవల, నాటక, సినిమా కథ రచయిత డాక్టర్ పెద్దింటి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిగిలి గోస అనగనగా ఒక కోడి పెట్ట వీటిపై ఆయన ఉపన్యసించారు. తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. ఇప్పుడున్న పరిస్థితులలో తెలుగు భాష ప్రాచుర్యం పెంచుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం బిఓఎస్ డాక్టర్ మంతిని శంకరయ్య, అధ్యాపకులు పరాశరం జయ కృష్ణ, మేకల లింగమూర్తి, శ్రీధర్ల కుమారస్వామి, శెట్టి దేవరాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



## పట్టణ ప్రగతిలో అంజయ్య సేవలు చిరస్మరణీయం

**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ పట్టణ ప్రగతితో పాటు ఈ ప్రాంతంలో విద్యా వ్యాప్తికి కృషి చేసిన ప్రిన్సిపాల్ అంజయ్య సేవలు చిరస్మరణీయం అని పలువురు వక్తలు కొనియాడారు. ఈ నెల 6 న మృతి చెందిన కాసం అంజయ్య దశదిన కర్మ, సంతాప సభ గురువారం ఉదయం గాయత్రి గార్డెన్స్ ఆవరణలో జరిగింది. లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు వై.సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యాహరించిన పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశుములు అంజయ్య జీవన ప్రస్థానం గురించి వివరించారు. అంజయ్య సేవలను గుర్తు చేస్తూ ప్రసంగించిన వారిలో లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, వైస్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ పి. హరికిషన్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి. లవకుమార్ రెడ్డి, లక్ష్మీ నరసింహా రావు, రవీంద్రనాథ్ గుప్తా వివిధ సంస్థల నాయకులు ప్రొఫెసర్ శంకరయ్య, ప్రొఫెసర్ రమణయ్య, గోపయ్య, జయహరి, డా. జి. సీతారామ్, నర్సయ్య, జి. రామచంద్రం, డా. పి. నాగేశ్వరరావు, సిహెచ్ వెంకట రమణ రెడ్డి, రామిని శ్రీనివాసులు, దోసపాటి శ్రీనివాస్, ఖమ్మం విశ్వశ్వర్రావు, వరంగల్ పిన్నా శివకుమార్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా కళాశాలలో పూర్వ విద్యార్థుల సంబరాలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విశ్వ విద్యాలయ మహిళా కళాశాలలో గురువారం పూర్వ విద్యార్థుల సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ బిడ్డగా, ఒక మహిళా లోక్ సభ సభ్యురాలుగా గర్వపడుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మహిళా కళాశాలలో తొమ్మిది కోర్సులు కొనసాగుతున్నాయి. ఈ కళాశాలలో ఇప్పటి వరకు 3,115 మంది విద్యార్థులు చదువు పూర్తి చేసి, వివిధ రంగాల్లో స్థిర పడ్డారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.మధు శ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె.రాజేందర్, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.రాజిరెడ్డి, ఆచార్య డి.సక్రియ, ఆచార్య ఎం.సత్యవతి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె.భాగ్య లక్ష్మి, డాక్టర్ కె.లలిత కుమారి, డాక్టర్ కె.కవిత, డాక్టర్ ఎ.రవిందర్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ కె.రామ్మోహన్, డాక్టర్ కె.కవిత, కె.సంధ్యారాణి, డాక్టర్ వి.నాగ రాజు, డాక్టర్ టి.అన్నపూర్ణ, డాక్టర్ డి.సుజాత, డాక్టర్ పి.రాజేందర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ రజని కుమార్, సురేష్ అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

